తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

హ్యూమన్ రిసోర్సెస్
సంస్థ: లీప్ రోబోస్
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b3e45b

2డి డిజైన్
సంస్థ: వైఖరీ డిజిటల్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, కేన్వా నైపుణ్యాలు
☛ internshala.com/i/36fa44

హ్యూమన్ రిసోర్సెస్
సంస్థ: లవ్‌కో
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: హ్యూమన్ రిసోర్సెస్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/8dc72b

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/d4c3e8

రిసెర్చ్ ఇంటర్న్‌షిప్
సంస్థ: డొటొ హెల్త్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: రిసెర్చ్ అండ్ ఎనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ecc799

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: ఎంబ్లిక్స్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, కోరల్‌డ్రా నైపుణ్యాలు
☛ internshala.com/i/401d3f

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: ది ఎడ్యుకేషన్ గ్రూప్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యం
☛ internshala.com/i/19a77b

ఇంజినీరింగ్ డిజైన్
సంస్థ: నానో ఫ్యూషన్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: ఆటో క్యాడ్ నైపుణ్యం
☛ internshala.com/i/28e46a

వరంగల్, హైదరాబాద్‌లో

వెబ్ డెవలప్‌మెంట్
సంస్థ: మాగ్నిఫై ఐటీ
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: మార్చి 14
అర్హతలు: బూట్‌స్ట్రాప్, సీఎస్ఎస్, జాంగో, హెచ్‌టీఎంఎల్, ఐఓటీ, జావాస్క్రిప్ట్, మెషీన్ లెర్నింగ్, మోఎస్‌క్యూఎల్, నోడ్.జేఎస్, పీహెచ్‌పీ, పైథాన్, రియాక్ట్‌జేఎస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/acd4d1

వెబ్ డెవలప్‌మెంట్
సంస్థ: హిలియస్ సాఫ్ట్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: మార్చి 14
అర్హతలు: యాంగ్యులర్ 7.0, కోడ్‌ఇగ్నైటర్, హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, జాంగో, హెచ్‌టీఎంఎల్, జావాస్క్రిప్ట్, జేక్వెరీ, లారావెల్, మైఎస్‌క్యూఎల్, నోడ్.జేఎస్, పీహెచ్‌పీ, పైథాన్, రియాక్ట్‌జేఎస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/111e11

చదువు
కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా:
చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512
edc@eenadu.in

డేటా ఉద్యోగాలకు... ఎస్క్యూఎల్!

డేటా అనేది సమాచార నిధి మాత్రమే కాదు, ఉద్యోగావకాశాలకు వారధి కూడా! డేటాను సమర్థంగా నిర్వహించగలిగే నిపుణులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతోంది. ఈ రంగంలో కొలువులు ఆశించేవారికి ఎస్క్యూఎల్ లాంగ్వేజ్ నేర్చుకోవడం చాలా ఉపయోగకరం. ఈ సర్టిఫికేషన్‌తో నేరుగా కొలువులు పొందే వీలుండటమే ఇందుకు కారణం. దీని గురించి మరిన్ని వివరాల్లోకి వెళితే...

ఎస్క్యూఎల్ పూర్తి పేరు 'స్ట్రక్చర్డ్ క్వెరీ లాంగ్వేజ్'. డేటాను అన్నివిధాలుగా నిర్వహించడంలో ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. దీన్ని ఐబీఎం కంపెనీ పరిశోధకులు 1970ల్లో సృష్టించారు. కోట్లకొద్దీ వివరాలుండే డేటాబేస్‌తో కమ్యూనికేట్ చేసేందుకు ఎస్క్యూఎల్ ఒక చక్కని మార్గం. కావాల్సిన సమాచారాన్ని పొందడం, అదనపు వివరాలు జోడించడం, అవసరం లేని విషయాలు తీసివేయడం, కొత్త డేటాబేస్ తయారుచేయడం వంటి అన్ని పనులనూ దీని సహాయంతో సులభంగా చేయవచ్చు. ఇది ఉపయోగించేవారికి చాలా సౌకర్యంగా ఉండే భాష.

అవసరాలేంటి?
బిజినెస్ ఇంటెలిజెన్స్ టూల్స్‌లో దీన్ని అధికంగా ఉపయోగిస్తున్నారు. డేటా సైన్స్, బిగ్ డేటా టూల్స్ ఎస్క్యూఎల్‌పై ఆధారపడి ఉన్నాయి. డేటా సంబంధిత ఉద్యోగాల్లో నిలదొక్కుకోవాలంటే ఉండాల్సిన ముఖ్యమైన నైపుణ్యాల్లో ఎస్క్యూఎల్ ఒకటని కంపెనీలు భావిస్తుండటం.. దీని అవసరాన్ని మరింత పెంచుతోంది.

ప్రయోజనాలు
ఎస్క్యూఎల్‌తో ఉన్న ప్రధానమైన వెసులుబాటు ఏంటంటే.. కోడింగ్‌తో పరిచయం లేని వారు కూడా సులభంగా ఉపయోగించవచ్చు. అయితే ఏదైనా ఒక ప్రోగామింగ్ లాంగ్వేజ్‌తో పరిచయం ఉండటం ఉపకరిస్తుంది. డేటా నిర్వహణలో పెద్ద పెద్ద లైన్లతో కోడ్ రాయాల్సిన అవసరం లేదు. 'ఇన్‌సర్ట్ ఇన్‌టూ', 'సెలక్ట్', 'అప్‌డేట్' వంటి పదాలతో, సులభమైన సింటాక్స్‌తో దీన్ని ఉపయోగించవచ్చు. పీసీ, ల్యాప్‌టాప్ వంటి అన్ని డివైజ్‌లలోనూ ఎటువంటి ఆపరేటింగ్ సిస్టమ్ ఉన్నా దీన్ని వాడొచ్చు. ఇతర అప్లికేషన్లతో సులువుగా కలిసి పనిచేస్తుంది. అంతేకాదు, ఇది వేగంగా నేర్చుకోగలిగిన భాష. ఇతర లాంగ్వేజ్‌లతో పోలిస్తే తక్కువ సమయంలో పట్టు సాధించవచ్చు.

« వేగవంతమైన క్వెరీ ప్రాసెసింగ్ దీని మరో ప్రత్యేకత. అధిక మొత్తంలో డేటాను వేగంగా, సమర్థంగా రిట్రీవ్ చేయగలదు. క్లిష్టమైన ప్రశ్నలకూ సెకెండ్లలో సమాధానాలు చెప్పేస్తుంది. ఆపరేషన్స్ అన్నీ త్వరితగతిన జరుగుతాయి. ఎస్క్యూఎల్‌ను డెవలపర్స్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్లు అధికంగా ఉపయోగిస్తుంటారు. ఎనలిటికల్ క్వెరీలను అడిగేందుకు ఇది బాగా ఉపయోగపడుతుంది.

మై ఎస్క్యూఎల్
తమ డేటాబేస్‌లకు ఎస్క్యూఎల్‌ను ఉపయోగించే పని లేకుండా చాలా కంపెనీలు బిల్ట్‌ఇన్ ఎస్క్యూఎల్ ఉన్న డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌ను ఉపయోగిస్తున్నాయి. 'మై ఎస్క్యూఎల్'ను ఒరాకిల్ సంస్థ అభివృద్ధి చేసి అందుబాటులో ఉంచింది. ఇది ఓపెన్ సోర్స్ అప్లికేషన్. అంటే ఎవరైనా ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకోవచ్చు. కంటెంట్‌ను వేగంగా తయారు చేయడానికి, మార్చడానికి చాలా వెబ్‌సైట్లు దీన్ని ఉపయోగిస్తూ ఉంటాయి. ఫేస్‌బుక్, గూగుల్, అడోబ్ వంటి ఎన్నో దిగ్గజ సంస్థలు దీని వినియోగదారులు.

ఉద్యోగావకాశాలు
ఈ రంగంలో చక్కని అవకాశాలు పొందేందుకు అన్ని ఎస్క్యూఎల్ కాన్సెప్టులు, థియరీలు నేర్చుకోవాల్సి ఉంటుంది. బీఈ, బీటెక్, ఎంసీఏ, ఇతర ఐటీ సంబంధిత డిగ్రీ, పీజీ కోర్సులు చేసినవారు దీన్ని నేర్చుకోవచ్చు. స్టార్టప్‌ల నుంచి పెద్దస్థాయి కంపెనీల వరకూ ఎస్క్యూఎల్ నిపుణుల అవసరం ఉంటుంది. వీరికిచ్చే జీతభత్యాలు వేగంగా పెరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇండీడ్ సంస్థ తాజా నివేదిక ప్రకారం.. భారత్‌లో ఒక ఎస్క్యూఎల్ డెవలపర్ సగటు జీతం ఏడాదికి రూ.4 లక్షల వరకూ ఉంది. ఫైనాన్స్, అకౌంటింగ్, వెబ్ డెవలప్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్.. వంటి ఎన్నో రంగాల్లో ఎస్క్యూఎల్ వినియోగం అధికంగా ఉంది.

నేర్చుకోవడం ఎలా?
ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ కోర్సుల ద్వారా దీన్ని సులభంగా అధ్యయనం చేసే వీలుంది. ఆఫ్‌లైన్‌లో పలు ఇన్‌స్టిట్యూట్‌లు, ఆన్‌లైన్‌లో సింప్లీలెర్న్, ఎడ్యురేకా, యుడెమీ వంటి సంస్థలు దీనిపై వివిధ కోర్సులు నేర్పిస్తున్నాయి. ఏ విధంగా చేసినా సర్టిఫికేషన్ ఉండటమనేది ఉద్యోగాలు పొందడంలో మరింతగా కలిసొచ్చే అంశం. మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి దిగ్గజ సర్టిఫికేషన్లకు డిమాండ్ ఉంది. ఇందుకు పరీక్ష రాసి ఉత్తీర్ణులవ్వాల్సి ఉంటుంది.

ఎకనామిక్స్‌లో పీజీ ఎక్కడ?

హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్‌లతో బీఏ చదువుతున్నాను. వీటిలో ఎకనామిక్స్ అంటే ఆసక్తి. ఈ సబ్జెక్టులో పీజీ అందించే మేటి సంస్థలు, ప్రవేశ వివరాలతోపాటు ఉద్యోగ అవకాశాలను తెలపండి?
–రాజు, నెల్లూరు

■ విస్తృత అవకాశాలు అందించే మేటి కోర్సుల్లో ఎకనామిక్స్ ఒకటి. పేరున్న సంస్థల్లో ఎంఏ ఎకనామిక్స్ చదివినవారు కెరియర్ పరంగా దూసుకెళ్లవచ్చు. అయితే ఇలాంటి వాటిలో ప్రవేశానికి బాగా శ్రమించడం తప్పనిసరి. ఎంఏ ఎకనామిక్స్‌లోనూ ఎన్నో స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల కాలంలో క్వాంటిటేటివ్ ఎకనామిక్స్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ఐఎస్ఐ- కోల్‌కతా, దిల్లీల్లో ఈ కోర్సు అందిస్తున్నారు. పరీక్షలో చూపిన ప్రతిభతో సీటు కేటాయిస్తారు. ఈ సంస్థల్లో అవకాశం వచ్చినవాళ్లు ప్రతినెల రూ.8000 స్టైపెండ్ అందుకోవచ్చు. ఎకనామిక్స్ కోర్సులు పూర్తిచేసుకున్నవారు పరిశోధకులు, విశ్లేషకులు, ఆర్థిక సలహాదారు, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్, వెంచర్ క్యాపిటలిస్ట్, ఆడిటర్, స్టాక్ బ్రోకర్, బిజినెస్ జర్నలిస్ట్ తదితర హోదాలతో ఉద్యోగాలు పొందవచ్చు. పీజీ అనంతరం పీహెచ్‌డీతో బోధన రంగంలో రాణించవచ్చు. ఎకనామిక్స్ పీజీతో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఏటా నిర్వహిస్తోన్న ఇండియన్ ఎకనామిక్ సర్వీసెస్ (ఐఈఎస్) పరీక్ష రాసుకోవచ్చు. ఎంపికైనవారు గ్రూప్ ఎ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తారు. అలాగే రిజర్వ్ బ్యాంకులో గ్రేడ్ బి పోస్టుల్లో కొన్నింటికి పీజీ ఎకనామిక్స్ అర్హతతో పోటీ పడవచ్చు.

జాతీయ స్థాయిలో మేటి సంస్థలు
జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూదిల్లీ; దిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, న్యూదిల్లీ; హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ; జామియా మిల్లియా ఇస్లామియా యూనివర్సిటీ, న్యూదిల్లీ; గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్, పుణే; మద్రాస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (ఎంఎస్ఈ), చెన్నై; బెనారస్ హిందూ యూనివర్సిటీ, వారణాసి; ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రిసెర్చ్ (ఐజీడీఆర్), ముంబయి; సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్ (సీడీఎస్), తిరువనంతపురం; బిట్స్ - పిలానీ, గోవా, హైదరాబాద్ క్యాంపస్‌ల్లో ఆనర్స్ విధానంలో ఎమ్మెస్సీ ఎకనామిక్స్ కోర్సు అందిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (బేస్), బెంగళూరు ఎమ్మెస్సీ ఎకనామిక్స్ కోర్సు అందిస్తోంది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నమూనాలో దీన్ని రూపొందించారు. వీటిలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, మరికొన్ని సంస్థలు సీయూసెట్ పీజీలో చూపిన ప్రతిభతో అవకాశం కల్పిస్తున్నాయి. మిగిలినవాటికి ఆ సంస్థలు నిర్వహించే పరీక్షలు విడిగా రాసుకోవాలి. ఆంధ్రా, ఉస్మానియా, ఎస్వీయూ, ఆచార్య నాగార్జున... పలు విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలలు తెలుగు రాష్ట్రాల్లో ఎకనామిక్స్ కోర్సు అందిస్తున్నాయి. పీజీ సెట్లతో ప్రవేశం పొందవచ్చు. ఐఐటీ దిల్లీ, రవుర్కెలాలు ఎమ్మెస్సీ ఎకనామిక్స్ కోర్సు అందిస్తున్నాయి. ఐఐటీలు నిర్వహించే జామ్‌తో ప్రవేశం లభిస్తుంది.

మనకోసం... ఎడ్యుటైన్‌మెంట్!

● ఈ విధానాన్ని అమెరికన్ విద్యావేత్తలు తొలిసారిగా ప్రతిపాదించారు. తరగతిగదిలోనూ, ఇంటివద్ద విద్యార్థులు సబ్జెక్ట్ నేర్చుకునేటప్పుడు కథలు, చిత్రాలు, బోర్డ్ గేమ్స్, వీడియోగేమ్స్ ఇంకా ఎన్నో రకాలైన సరదా అంశాలను ఉపయోగించడం ఇందులో ఉంటుంది.

● పజిల్స్, చెస్ వంటి సంప్రదాయ ఆటలతోపాటు ఇప్పుడు ఆన్‌లైన్‌లో అధికంగా లభిస్తున్న ఎడ్యుకేషనల్ గేమ్స్ ద్వారా విద్యార్థులు సులువుగా నేర్చుకునేలా వారిని ప్రోత్సహించడం ఈ విధానం ప్రధాన ఉద్దేశం.

● ఇప్పుడు చాలా పాశ్చాత్య యూనివర్సిటీల్లో లెగోస్ (బిల్డింగ్ బ్లాక్స్)ను ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్, రోబోటిక్స్ వంటి సబ్జెక్టులు నేర్పేందుకు ఉపయోగిస్తున్నారు! అంతేకాదు.. సబ్జెక్టుకు సంబంధించిన డాక్యుమెంటరీలు చూడటం, గేమిఫికేషన్, స్టోరీ టెల్లింగ్ మెథడ్స్‌ను ఉపయోగించడం ద్వారా విద్యార్థులు మరింత ఇష్టంగా నేర్చుకునేలా చేయడం దీని వెనకున్న ప్రధాన లక్ష్యం.

గంటలతరబడి కూర్చుని ఒక వెబ్ సిరీస్ ఎపిసోడ్ల మీద ఎపిసోడ్లు గ్యాప్ లేకుండా చూసేస్తాం. నచ్చిన ఫ్రెండ్స్‌తో మాటలు మొదలుపెట్టి టైం ఎంతయ్యిందో కూడా తెలీకుండా కబుర్లలో మునిగిపోతాం. ఇలాంటి సమయాల్లో అస్సలు అలసట తెలియదు, ఎక్కడా బోర్ కొట్టదు... కానీ పుస్తకం తీస్తే మాత్రం అరగంటకోసారి ఆవులిస్తూ అవస్థలు పడతాం. ఎందుకిలా?

ఎడ్యుటైన్‌మెంట్!.. లెర్నింగ్‌లో ఒక కొత్త పంథా. నేర్చుకోవడాన్ని మరింత ఆసక్తికరంగా మార్చాలనే ఉద్దేశంతో చాలాచోట్ల అనుసరిస్తున్న విధానం. ఇదేంటో మనమూ చూసేద్దాం!

● ఎందుకంటే ముందుచెప్పిన రెండు విషయాలు మనకు ఎంటర్‌టైన్‌మెంట్. మనసు వద్దన్నా దానిపై వందశాతం ఏకాగ్రత పెడుతుంది. కానీ చదువు అలా కాదు. తెలియని విషయాలను, అంతగా ఆసక్తి కలిగించని అంశాలను పట్టుబట్టి నేర్చుకోవడం కష్టమే.

● మరి చదువు కూడా సరదా అంశాల్లా ఆసక్తికరంగా మారితే బాగుంటుంది కదా? ఈ ఆలోచనతోనే ఈ సరికొత్త విధానం రూపుదిద్దుకుంది, అదే 'ఎడ్యుటైన్‌మెంట్'. ఎడ్యుకేషన్‌ను, ఎంటర్‌టైన్‌మెంట్‌ను కలగలిపిన ఈ పద్ధతిలో నేర్చుకోవడం చాలా సరదాగా ఉంటుంది!

ఎన్నో లాభాలు
ఇటువంటి ఆసక్తికర విధానాలతో ఎన్నో లాభాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇలా ఇంటరాక్టివ్ విధానంలో పాఠాలు నేర్చుకున్న విద్యార్థులు ఉత్తమ గ్రేడ్లు పొందడమే కాదు, పాఠాలను ఎక్కువ కాలం గుర్తుంచుకోవడం, సందర్భానికి తగినట్లు ఉపయోగించడం చేయగలుగుతారు. వీరు శారీరకంగా, మానసికంగా దృఢంగా మారడమే కాదు.. బృందాల్లో కలసిమెలసి పనిచేయగలుగుతారు. ఇది విద్యార్థుల ప్రేరణను, ఏకాగ్రతను, అర్థం చేసుకునే సామర్థ్యాన్ని.. పెంపొందిస్తుందని రుజువైంది.

ఇందుకోసం ఇప్పటికే కొన్ని ప్రత్యేక వెబ్‌సైట్లు కూడా ఉన్నాయి. వీటిలో కోడింగ్, వందలకొద్దీ అకడమిక్ టాపిక్స్, స్టెమ్ సబ్జెక్టులను సైతం చాలా సరదాగా నేర్చుకోవచ్చు. కొన్ని సైట్లు వర్చువల్ రియాలిటీను కూడా ఉపయోగిస్తున్నాయి. విద్యార్థి చేయాల్సిందల్లా వాటిలోకి లాగిన్ అయ్యి నేర్చుకోవడమే! అయితే ఇలా చదివేటప్పుడు దృష్టి మొత్తం పాఠంపైనే ఉండాలి సుమా!

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

ఏపీ ఈసెట్-2023
ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్)-2023 నోటిఫికేషన్ విడుదలయింది. దీని ద్వారా బీఈ/ బీటెక్/ బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ విధానంలో రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు.
అర్హత: పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమెటిక్స్).
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 10-03-2023.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 10-04-2023.
పరీక్ష తేదీ: 05-05-2023.
వెబ్‌సైట్: https://cets.apsche.ap.gov.in/ecet/

బీసీ గురుకులాల్లో అయిదో తరగతి ప్రవేశాలు
విజయవాడలోని మహాత్మా జ్యోతిబా పులే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహించే 103 బీసీ బాలబాలికల పాఠశాలల్లో 2023-24 విద్యాసంవత్సరానికిగాను అయిదో తరగతి (ఇంగ్లిషు మీడియం, స్టేట్ సిలబస్) ప్రవేశాలకు ప్రవేశ ప్రకటన వెలువడింది. అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు.
మహాత్మా జ్యోతిబా పులే ఏపీ బీసీడబ్ల్యూ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2023
విద్యార్హత: విద్యార్థులు సంబంధిత జిల్లాల్లోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నాలుగో తరగతి 2022-23 విద్యా సంవత్సరంలో చదివి ఉండాలి. జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి సంబంధిత జిల్లాలోని పాఠశాలల్లో చదువుతూ ఉండాలి.
వయసు: ఓసీ, బీసీ, ఈబీసీ విద్యార్థులు 9 నుంచి 11 ఏళ్ల మధ్య; ఎస్సీ/ ఎస్టీ విద్యార్థులు 9 నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలి.
ఆదాయ పరిమితి: విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షకు మించకూడదు.
ప్రవేశ పరీక్ష: ప్రవేశ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఓఎంఆర్ షీట్ విధానంలో 50 మార్కులకు నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం తెలుగు/ ఆంగ్ల మాధ్యమాల్లో ఉంటుంది.
పరీక్షా కేంద్రం: విద్యార్థుల సంబంధిత జిల్లాలో పరీక్ష నిర్వహిస్తారు.
సీటు కేటాయింపు: ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ, రిజర్వేషన్, ప్రత్యేక కేటగిరీ (అనాథ/ మత్స్యకార) ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.100.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04-04-2023.
ప్రవేశ పరీక్ష తేదీ: 16-04-2023.
వెబ్‌సైట్: https://mjpapbcwreis.apcfss.in/

ఐసర్ తిరుపతిలో పీహెచ్‌డీ ప్రోగ్రాం
తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐసర్) పీహెచ్‌డీలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, ఎర్త్ అండ్ క్లైమేట్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీతో పాటు వ్యాలిడ్ జేబీఈఈబీఐఎల్ఎస్ 2022, జేఆర్ఎఫ్, నెట్, గేట్, జెస్ట్ స్కోరు.
వయసు: 28 ఏళ్లు మించకూడదు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 3, 2023.
ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల వివరాల వెల్లడి: ఏప్రిల్ 20-25, 2023.
ఇంటర్వ్యూ తేదీలు: మే 25-30, 2023.
ఇంటర్వ్యూ ఫలితాల ప్రకటన: జూన్ 10-15, 2023.
పీహెచ్‌డీలో చేరే తేదీ: ఆగస్టు 1, 2023.
వెబ్‌సైట్: http://www.iisertirupati.ac.in/admissions/phd/

అప్రెంటిస్‌షిప్

ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్‌లో ఐటీఐ అప్రెంటిస్ ఖాళీలు
అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రం రోయింగ్‌లోని ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్ 2023-24 సెషన్‌కు దిబాంగ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్‌లో ఏడాది అప్రెంటిస్ శిక్షణలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అప్రెంటిస్ ఖాళీలు: 11
ట్రేడులు: ఎలక్ట్రీషియన్, మెకానిక్, ఫిట్టర్, సర్వేయర్, ప్లంబర్, వెల్డర్, సీవోపీఏ. **అర్హత:** సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ.
వయసు: 01.04.2023 నాటికి 18- 30 సంవత్సరాల మధ్య ఉండాలి.
స్టైపెండ్: నెలకు రూ.7,700.
ఎంపిక: విద్యార్హతలు, ఐటీఐలో సాధించిన మార్కుల ఆధారంగా.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20.03.2023.
వెబ్‌సైట్: http://www.nhpcindia.com/

ఉద్యోగాలు

ఐసీఎస్ఐఎల్-న్యూదిల్లీలో 583 పోస్టులు
న్యూదిల్లీలోని ఇంటెలిజెంట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఇండియా లిమిటెడ్ (ఐసీఎస్ఐఎల్) 583 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
● మీటర్ రీడర్స్: 486 ● ఫీల్డ్ సూపర్‌వైజర్లు: 97
అర్హత: 1. **మీటర్ రీడర్స్:** 12వ తరగతి ఉత్తీర్ణత.
వయసు: 18-30 ఏళ్లు ఉండాలి. నెలకు రూ.20357 చెల్లిస్తారు.
2. **ఫీల్డ్ సూపర్‌వైజర్లు:** గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత.
వయసు: 21-35 ఏళ్లు ఉండాలి. నెలకు రూ.22146 చెల్లిస్తారు.
ఎంపిక: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.1000.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 10.03.2023.
వెబ్‌సైట్: https://icsil.in/requirementncareers